01ATP11F_01ATP11F.qxd 11-05-2026 PM 11:09 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 12 మే 2026 పేజీలు : 04

చంద్రబాబు విజన్ తో రాయలసీమ యువతకు బంగారు భవిష్యత్తు..
తిరుపతి జిల్లా వేదికగా కొలువుదీరనున్న రాయల్ ఎన్ ఫీల్డ్ కంపెనీ..
రూ.2,200కోట్ల పెట్టుబడితో ఏపీలోకి అడుగుపెట్టనున్న ఎన్ ఫీల్డ్ కంపెనీ

రాయలసీమ నేటి నుండి రాయల్ సీమ

మడకశిర టౌన్ మే 11 ప్రభాతవార్త

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమ ప్రాంతం రాయల్ సీమగా మారబోతున్నాయని చెప్పడానికి ఎంతగానో గర్వపడుతున్నానని టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే రాజు , రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలతో ర్యాలీ భారీగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ : ప్రపంచ ప్రఖ్యాత మోటార్ సైకిళ్ల తయారీ సంస్థ రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ తెలుగునేలపై అడుగుపెట్టడం ప్రతి తెలుగువాడికి గర్వించదగిన విషయం అని తెలిపారు. తెలుగు ప్రజల హితం కోరి పనిచేసే నాయకులు నారా చంద్రబాబునాయుడు అని, ఆయన విజన్ నుండే తెలుగువారి అని సరికొత్త చరిత్ర

నాయకులు, కార్యకర్తలతో రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనంతో ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే రాజు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు.

కీర్తిప్రతిష్టలు ప్రపంచస్థాయికి ఎదిగిందని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. చిత్తూరుజిల్లా, సత్యవేడులో 267 ఎకరాల విస్తీర్ణంలో, రూ.2,200కోట్ల పెట్టుబడితో, 5వేల మందికి పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ ఏపీకి దూసుకొస్తోంది. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువుప్రాంతం అని లిఖించబడిన చరిత్ర చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలనలో రాయలసీమ అంటే ఆటోమొబైల్ హబ్ అని, స్పోర్ట్స్ హబ్ అని, ఇండస్ట్రియల్ కారిడార్ నమోదుకాబడుతోంది. 201924 మధ్య కాలంలో రాయలసీమ యువత ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే నేడు చంద్రబాబు దార్శనికత వల్ల వస్తున్న కంపెనీల దెబ్బకు ప్రక్కరాష్ట్రం యువత ఏపీకి వచ్చి ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. మన రాష్ట్రం యువత కలలకు రెక్కలు తొడిగేవిధంగా వేలాది ఉద్యోగావకాశాలు తీసుకొస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువమంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చే విషయంలో చేస్తున్న కృషి కొనియాడదగినది. భారతదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం ఏపీకే వచ్చాయంటే అది కేవలం చంద్రబాబుగారి వల్లే సాధ్యమైంది. రాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో నింపుతున్న చంద్రబాబుకి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు. రాయలసీమ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ మంత్రి పర్యటనలను విజయవంతం చేయండి - జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

ప్రధాని, ముఖ్యమంత్రి, రక్షణ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు

శ్రీ సత్య సాయి జిల్లా, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 15వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు దేశరక్షణ శాఖకు సంబంధించిన ప్రాజెక్టు శంకుస్థాపనకు వచ్చేస్తున్నందున వారి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంనందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పటిష్ట బందోబస్తు నిర్వహించాలనీ, హెలిప్యాడ్ వద్ద ఆర్ అండ్ బి అధికారులు బ్యారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్ లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. సౌండ్ సిస్టం, ఎల్‌ఈడి స్క్రీన్స్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని సమాచారశాఖ అధికారికి, శానిటేషన్‌ను నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అత్యవసర సేవలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు, అగ్నిమాపక వాహనము ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగించ కుండా, హంగు ఆర్బాటాలకు పోకుండా సజావుగా బహిరంగ సభను నిర్వహించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అంతకు మునుపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరియు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తోపాటు ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇతర మంత్రులు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కేంద్ర రక్షణ శాఖ అధికారులు జిల్లా ప్రభుత్వ అధికారులు తదితరులు కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. పుట్టపర్తిలో లక్ష కోట్ల వ్యయంతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆమడగూరులో రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుండటం నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తుందన్నారు. సత్యసాయిబాబా నడయాడిన పుణ్యక్షేత్రంపై ప్రత్యేక అభిమానంతో 650 ఎకరాలలో పరిశ్రమలు ఏర్పాటుకు ఎంతో మొగ్గు చూపారని కొనియాడారు. ఈ పరిశ్రమల ద్వారా క్షేత్రస్థాయిలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పుట్టపర్తి ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ మంత్రి పర్యటన ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి, కలెక్టర్, కేంద్ర అధికారులు దృశ్యం.

నలుగురు గంజాయి విక్రేతలకు 10 ఏళ్ల శిక్ష - రూ.లక్ష జరిమానా

- మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు

అనంతపురం క్రైమ్ మే 11 ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులకు అనంతపురంమొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి సత్యవాణి తీర్పునిచ్చారు. నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు, ఒక్కొక్కరికి రూ. లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారు.

కేసు వివరాలిలా :

2024 ఫిబ్రవరి 23న గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూరు రోడ్డు, షికారి కాలనీ వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో అప్పటి సిఐ రామసుబ్బయ్య, సిబ్బంది దాడులు నిర్వహించారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నలుగురు ముద్దాయిలను పట్టుకుని తనిఖీ చేయగా, వారి వద్ద భారీ మొత్తంలో గంజాయి లభ్యమైంది.

శిక్ష పడిన నేరస్థులు వీరే

ఏ1: షికారి నాగు (38), భాగ్యనగర్, గుంతకల్. (4.500 కేజీల గంజాయి స్వాధీనం)

ఏ2: బుడగ జంగం నరసప్ప (49), మంత్రాలయం మండలం, కర్నూలు జిల్లా. (500 గ్రాముల గంజాయి స్వాధీనం)

ఏ3: మేకల ప్రసాద్ (43), తాటిచెర్ల, అనంతపురం రూరల్. (500 గ్రాముల గంజాయి స్వాధీనం)

ఏ 4: ఖీ.ఖీ. నాసిర్ హుస్సేన్ (40), అనంతపురం టౌన్. (500 గ్రాముల గంజాయి స్వాధీనం)

దర్యాప్తు ప్రాసిక్యూషన్ :

శిక్ష పడిన వారికి జైలుకు తరలించిన పోలీసులు

ఈ కేసును ప్రస్తుత సీఐ తీ. మనోహర్ దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పీపీ లేపాక్షి నాయుడు బలమైన వాదనలు వినిపించారు. ముగ్గురు సాక్షులను విచారించిన అనంతరం, నిందితులపై మోపబడిన ఎన్ డీ పీ సీ చట్టం 8(సీ) రెడ్ విత్ 20(బీ) కింద నేరం రుజువు కావడంతో కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది.

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన: స్పెషల్ పీపీ లేపాక్షి నాయుడు సీఐ విజయ భాస్కర్ గౌడ్ గుంతకల్ వన్ టౌన్ సీఐ మనోహర్, అప్పటి సి.ఐ రామసుబ్బయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ మారెన్న, కోర్టు కానిస్టేబుల్ రజాక్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, కేసును విజయవంతంగా నడిపించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ జగదీష్ అభినందించారు. మాదక ద్రవ్యాల విక్రయానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఎగ్జిబిషన్ ఏర్పాటుకు లంచం డిమాండ్

- రూ.25వేలు తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఇన్‌ఛార్జ్ ఆరోగ్యాధికారి,జూనియర్ అసిస్టెంట్

అనంతపురం, మే 11 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో డి.ఈ., ఇన్‌ఛార్జ్ ఆరోగ్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డి.ఎల్.నరసింహ, జూనియర్ అసిస్టెంట్ సందీప్‌లు ఎగ్జిబిషన్ ఏర్పాటు కోసం శానిటేషన్ సర్టిఫికేట్ ఇవ్వడానికి నిర్వాహకుని నుంచి రూ.25వేలు లంచం తీసుకుంటూ నేరుగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. సోమవారం ఏసీబీ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. డిఎస్పీ తెలిపిన వివరాల మేరకు గుత్తి రోడ్డులో ఎగ్జిబిషన్ ఏర్పాటు కోసం శానిటేషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని నిర్వాహకుడు అధికారులను సంప్రదించగా రూ.30 వేలకు లంచం డిమాండ్ చేశారని అయితే రూ.25 వేలకు ఒప్పందంకుదుర్చుకొని జూనియర్ అసిస్టెంట్ సందీప్ ద్వారా, ఇన్‌ఛార్జ్ అధికారి డి.ఎల్.నరసింహలు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ విషయంపై ఏసీబీ అధికారులను సంప్రదించి ఎగ్జిబిషన్ నిర్వాహకుడు పూర్తి వివరాలు అందజేయగా, నిర్దిష్టమైన ప్రణాళికతో స్థానిక రైతుబజారువద్ద 25వేలు లంచం తీసుకుంటుండగా జూనియర్ అసిస్టెంట్ సందీప్‌ను ఏసీబీ డిఎస్పీ బృందం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

అనంత రం సందీప్ మా అధికారి ఆదేశాల మేరకు నేను లంచం తీసుకున్నానని ఏసీబీ అధికారులకు వెల్లడించాడు. అనంతరం కార్యాలయంలో తన ఛాంబర్‌లో విధుల్లో ఉన్న డి.ఎల్.నరసింహను అదుపులోకి తీసుకొని విచారించి, ఇరువురిపై కేసు నమోదు చేసి, కర్నూలు ఏసీబీ జిల్లా కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో డిఎస్పీ ప్రసాద్‌రెడ్డితో పాటు సి.ఐ.హమీద్‌ఖాన్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఇన్‌ఛార్జ్ ఆరోగ్యాధికారి,జూనియర్ అసిస్టెంట్

ముడుపులకు కేరాఫ్ అడ్రస్ గా ప్రభుత్వ కార్యాలయాలు..?

- సచివాలయాల్లో సేవలపై ప్రజల్లో అనుమానాలు.. - పారదర్శకత పెంపుపై చర్యలు అవసరమన్న అభిప్రాయం

కళ్యాణదుర్గం, మే 11 ప్రభాతవార్త

ఆర్థిక నేరాలకు అడ్డాగా మారుతున్న కళ్యాణదుర్గం శీర్షికన పెద్ద పెద్ద ఆర్థిక నేరాలపై వార్తలో కథనం వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ఇటీవల కళ్యాణదుర్గం ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాల ముడుపుల పనితీరుపై ఇటీవల ప్రజల్లో వివిధ స్థాయిల్లో చర్చ సాగుతోంది. ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో కొన్ని సేవలు పొందేందుకు ఆలస్యం జరుగుతోందని, కొన్ని సందర్భాల్లో అనధికార డిమాండ్లు ఎదురవుతు న్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు ఇంటి వద్దనే ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. మండల పరిషత్‌లు, మున్సిపాలిటీల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ వ్యవస్థపై ప్రజల్లో మంచి అంచనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో పనుల నిర్వహణపై సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఇటీవల కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ఆర్థిక లావా దేవీలకు సంబంధించిన కొన్ని అంశాలు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో, ఇప్పుడు సచివాలయాల పనితీరుపై కూడా చర్చ ప్రారంభమైంది. కొందరు ఉద్యోగులపై "పనులు త్వరగా జరగాలంటే అదనపు ఖర్చులు తప్పవు" అనే ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతు న్నారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతి నిధులు కూడా సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు పారదర్శకంగా అందాలి" అనే అభిప్రాయం ఎక్కువగా వ్యక్తమవుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సౌకర్యవంత మైన వాతావరణం కల్పించడం, సేవలందించే విధానంలో పారదర్శకత పెంపు, ఫిర్యాదులపై తక్షణ స్పందన వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే అపోహలు తొలగించేలా స్పష్టత ఇవ్వాలని సూచిస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడాలంటే సేవలందించే ప్రక్రియలో జవాబు దారీతనం, పారదర్శకత, సమయపాలన కీలకమని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

వారసత్వ రాజకీయాలకు మంగళం పలుకుతున్న ప్రజాభిప్రాయం

భవిష్యత్ రాజకీయాలను ఉన్నోడు - లేనోడు" మధ్య అంతరం శాసించే రోజులు దూరంలో లేవు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి

కళ్యాణదుర్గం, మే 11, ప్రభాతవార్త:

రాజకీయ పరిణామాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి

దేశ రాజకీయాల్లో వేగంగా మారుతున్న సామాజికఆర్థిక సమీకరణాలు సంప్రదాయ వారసత్వ రాజకీయాలకు సవాల్ విసురుతున్నాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమిళ నాడులో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ, బడుగు బలహీన వర్గాల అసంతృప్తి ఇక ఓట్ల రూపంలో మాత్రమే కాకుండా పాలనా మార్పుల రూపంలో వ్యక్తమవు తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. టి.వి.కే అధ్యక్షుడు విజయ్ ఎదుగుదల ను ప్రస్తావిస్తూ, అది కేవలం ఒక సినీనటు డి రాజకీయ ప్రవేశం కాదని, సమాజంలో పెరుగుతున్న అసమానత లపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆగ్రహానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతు న్న కుటుంబాధారిత రాజకీయాలపై సామాన్య ప్రజల్లో విసుగు పెరుగు తోందని, అధికారాన్ని కొద్దిమంది కుటుంబాలు శాశ్వత హక్కులా భావించే ధోరణికి ప్రజలు క్రమంగా వ్యతిరేకంగా నిలుస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు రాజకీయాలను ప్రభావితం చేసిన కులం, మతం, డబ్బు, బంధుత్వం వంటి అంశాలు భవిష్యత్తులో ప్రభావం కోల్పోయే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన విశ్లేషించారు. "ఉన్నోడు – లేనోడు" అనే ఆర్థిక అంతరమే రాబోయే రాజకీయాల ప్రధాన అజెండాగా మారబోతోందని, పేదల ఆకాంక్షలు ఇక సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా అధికార భాగస్వామ్యాన్ని కూడా డిమాండ్‌చేసే దిశగా వెళ్తున్నాయని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, శ్రమ దోపిడీ, సామాజిక అసమానతలు అణగారిన వర్గాల్లో కొత్త ఆలోచనలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. ఒకప్పుడు రాజకీయ సిద్ధాంతాల ఆధారంగా ఏర్పడిన ప్రజాభిప్రాయం, ఇప్పుడు జీవన వాస్తవాల చుట్టూ తిరుగుతోందని, ఆకలి, ఉపాధి, ఆర్థిక భద్రత వంటి అంశాలే ప్రజల రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. "అత్యవసర పరిస్థితుల్లో నీరు కట్టలు తెంచుకుని ప్రవహించినట్లే, ప్రజల ఆవేదన కూడా ఒక దశకు చేరుకున్నప్పుడు మార్పు వైపు దూసుకెళ్తుంది. అది సమాజ సహజ స్వభావం" అని చల్లపల్లి వీరయ్య చౌదరి వ్యాఖ్యానించారు. తమిళనాడులో కనిపిస్తున్న ఈ రాజకీయ మార్పు అక్కడికే పరిమితం అవుతుందని భావించడం పొరపాటేనని, ఆసేతు హిమాచలం వరకు ఈ ప్రభావం వ్యాపించే అవకాశాలను కొట్టిపారేయలే మన్నారు. దేశ రాజకీయాల్లో సమూల మార్పులకు బాటలు పడుతున్న సూచనలు ఇప్పటికే కనిపిస్తున్నాయని, భవిష్యత్తులో సామాన్య ప్రజల ఆవేదనలే అధికార సమీకరణాలను నిర్ణయించే స్థాయికి చేరుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆర్డీటీ మహిళా బ్యాంకు నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

కంబదూరు ,మే 11, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలో ఆర్డీటీ మహిళా బ్యాంకు నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో టిడిపి నేత మాజీ జడ్పీటీసీ కరణం రామ్మోహన్ చౌదరి,ఆర్డీటీ మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి తహశీల్దార్ బాలకిషన్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్డీటీ మహిళా బ్యాంకు అద్దె భవనంలో కొనసాగుతోందని, దీంతో కార్యకలాపాల నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మహిళల అవసరాలకు అనుగుణంగా శాశ్వత భవనం అవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వం స్థలం కేటాయిస్తే మహిళా బ్యాంకు నిర్మాణానికి ఆర్డీటీ సంస్థ ముందుకు వస్తుందని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి కార్యకలాపాలకు మహిళా బ్యాంకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీటీ మహిళా సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అనుంపల్లి బాపూజీ నగర్ లోబహిరంగంగానే కర్ణాటక మద్యం విక్రయాలు!

అధికారులకు సవాల్‌గా అక్రమ దందా రాత్రికి రాత్రే గ్రామానికి కర్ణాటక మద్యం సరఫరా అదుపుచేయడంలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది విఫలం

శెట్టూరు, మే 11 ప్రభాతవార్త

తాగి పడేసిన కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు

మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో నూ మూడు,నాలుగు, చోట్ల కర్ణాటక మద్యం కేంద్రాలను కొనగి స్తూఉన్న సంబంధిత ఎక్సైజ్ పోలీస్ శాఖలు వాటిని అదుపు చేయలేక నిర్వీర్యం అవుతున్నారని మండ లంలోని వివిధ గ్రామాల ప్రజలు వాపోయారు. ఇందు లో భాగంగా పెచ్చుమీరి అక్రమమద్యం విక్రయిస్తున్న అనుంపల్లి గ్రామంబాపూజీ నగర్ లో కర్ణాటక మద్యం అక్రమ విక్రయాలు రోజురోజుకూ బహిరంగరూపం దాల్చుతున్నాయి. గల్లీ గల్లీలోనే టెట్రా పాకెట్లను బహిరంగంగా విక్రయిస్తూ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో అక్రమ మద్యం సరఫరా చేసుకొని ఓచోట నిలువ ఉంచుకొని పగలంతా వ్యాపారం చేసుకొని ఎలాంటి భయం లేకుండా మద్యం అమ్మకాలు సాగించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అధిక ధరలకు టెట్రా పాకెట్లు విక్రయిస్తూ యువతను మద్యం బారిన పడేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు వీధుల్లో ఖాళీ పాకెట్లు దర్శనమివ్వడం, ప్రాంతమంతా మద్యం కేంద్రంగా మారిపోవడం స్థానికులను కలవరపెడుతోంది. అధికారుల కళ్ల ముందే ఈ దందా సాగుతున్నా చర్యలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గల్లీ గల్లీలు కర్ణాటక మద్యం పాకెట్లతో ముంచెత్తుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు బహిరంగంగానే విక్రయాలు జరుగుతుండడంతో యువత తమ జీవితాలను పాడు చేసుకుని కర్ణాటక మద్యం కు బానిసలు అవుతున్నారని ఈ అక్రమ కర్ణాటక మద్యం దందాను ఆపేది ఎవరి వల్ల కాదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు.ఈ గ్రామంపై ప్రత్యేక దాడులు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రాజీవ్ కాలనీలో ఆయుర్వేద వైద్య శిబిరం

లేపాక్షి, మే 11 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని రాజీవ్ కాలనీలో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ సాహితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో స్థానికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ ఇరగంరెడ్డి, యోగా శిక్షకులు శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

గోపాల్ మృత దేహానికి నివాళి ఆర్థిక సాయం అందించిన పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం మే 11 ప్రభాతవార్త

గోపాల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు గోవిందయ్యా దొడ్డి కు చేరుకున్న మండల కన్వీనర్ మృతుని పార్థివ దేహానికి నివా ళులు.. కుటుంబానికి భరోసా బ్రహ్మన ముద్రం మండలం గోవిందయ్యా దొడ్డి గ్రామానికి చెందిన గోపాల్ అనారోగ్యంతో అకాల మరణం చెందడం పట్ల కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సోమవారం గోవిందయ్యా దొడ్డి గ్రామానికి చేరుకున్నారు. మృతిచెందిన గోపాల్ పార్థివ దేహానికి పాలబండ్ల శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే తరపున ధైర్యం చెప్పారు. కుటుంబానికి వచ్చిన ఈ కష్టం కలచివేసింది. కార్యకర్తల క్షేమమే ఎమ్మెల్యే గారి ప్రథమ ప్రాధాన్యత" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రుద్రప్ప, మాజీ ధర్మకర్త వెంకటేష్, మురళి గోవింద జగనన్న బిజీ ఆంజనేయులు గౌరన్న తదితరులు నివాళులర్పించారు

మహిళల చైతన్యంతోనే భద్రత సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి రవిబాబు

డి.హిరెహాళ్ మే 11 ప్రభాతవార్త

సమావేశంకు హాజరైన మహిళలు, చిన్నారులు

అన్ని రంగా లందు మహిళలు చైతన్యవంతులైన పుడే మహిళలు, చిన్నారుల భద్రత సాధ్యమవుతుంద ని కళ్యాణదుర్గం డి.ఎస్.పి రవి బాబు పేర్కొన్నా రు. సోమవారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి ఆధ్వర్యంలో రాయదుర్గం రూరల్ సీఐవెంకటరమణ మహిళలు, చిన్నారులు భద్రతపై స్త్రీ రక్ష పోర్టల్ కార్యక్రమంలో భాగంగ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతు మహిళా సంరక్షణ చట్టాలపై మహిళల్లో స్పష్టమైన అవగాహన పెంపొందించినప్పుడే మహిళలు చైతన్యవంతులు అవుతారని ఆయన తెలిపారు. స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్, అత్యవసర సేవల వినియోగంపై మార్గనిర్దేశం, క్రైం అగనెస్ట్ ఉమెన్ నియం త్రణకు ముందస్తు జాగ్రత్తలపై మహిళలకు సూచనలు అందించడం శుభప్ర దం అని ఆయన వివరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా స్త్రీరక్ష పోర్టల్ ద్వారా నెమ్మదిగా ఇంటి నుండే సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకునే విధంగ మహిళలకు పొలంసాలపై అవగాహన కల్పించడం శుభప్రదమని డిఎస్పి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని డి.ఎస్.పి పేర్కొన్నారు.అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఏవైన సమస్యలు వచ్చినప్పుడు వెంటనే మీ పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100/112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎస్.ఐ.లు గురుప్రసాద్ రెడ్డి, నాగమధు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజంగా చేయడమే ధ్యేయం

గుమ్మఘట్ట మే 11 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు రమేష్

మండల పరిధి లోని పూలకుంట గ్రామంలో సోమవా రం వైద్యులు డాక్టర్ ఎన్ రమేష్ ఆధ్వ ర్యంలో "టీబి ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం" లో భాగంగా టీబి అంతం చేయడమే దీన్ని ప్రధాన కారణమని ఉద్దేశంగా గ్రామంలో రెండు రోజుల కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు దాదాపుగా 86 మందికి " చెస్ట్ ఎక్స్ రే " లు తీసి వ్యాధి నిర్ధారణకు పంపడం జరిగినది. 2030 సంవత్సరం నాటికి టీబి రహిత దేశంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. ముఖ్యంగా పొగాకుతో చేసిన ఉత్పత్తులను ఎక్కువగా వాడే వారికి , పరిశ్రమలలో దుమ్ము దూలికి పనిచేసే వారికి ఈ యొక్క కార్యక్రమం గ్రామాలలో నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పూలకుంట గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని బాగా వినియోగించుకున్నారు. టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని విస్తృతంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తూ ,ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఎంకే సత్యనారాయణ మరియు టీబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి శ్రీకాంత్ నాయక్, మరియు ఏఎన్ఎం రోజ్ నయోమి, హెల్త్ అసిస్టెంట్ నారాయణస్వామి ఎం ఎల్ హెచ్ పి లు హేమలత, గౌరమ్మ , హృదయాంజలి, ఆశాలు శకుంతల , దుర్గమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వీయ జనగణన పారదర్శకంగా కొనసాగుతోంది

కంబదూరు తహశీల్దార్ బాలకిషన్

కంబదూరు, మే 11, ప్రభాతవార్త

కంబదూరు మండలంలో స్వీయ జనగణన ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతున్నట్లు తహశీల్దార్ బాలకిషన్ సోమవారం తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు ఇంటింటికి వెళ్లి ఇళ్ళ జాబిత ,గణన వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారని చెప్పారు.మండల వ్యాప్తంగా మొత్తం 81 మంది ఎన్యుమరేటర్లు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటివరకు 4,281 ఇళ్లలో సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే 14,645 కుటుంబాలకు సంబంధించిన వివరాలను నమోదు చేశామని వెల్లడించారు.ఈ సర్వేలో భాగంగా మండలంలోని సుమారు 59 వేల జనాభాకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సరైన సమాచారం అందించి అధికారులకు సహకరించాలని తహశీల్దార్ బాలకిషన్ విజ్ఞప్తి చేశారు.

కడపలో టిప్పు సుల్తాన్ పేరుతో జరిగిన దాడుల వెనుక పెద్ద కుట్ర విష్ణువర్ధన్ రెడ్డి

పుట్టపర్తి రూరల్ మే 11 ప్రభాతవార్త:

విష్ణువర్ధన్ రెడ్డి

కడపలోని అల్మాస్ పేట సర్కిల్ కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడం దాని పర్యవసానం జరిగిన దాడుల వెనక పెద్ద కుట్ర కోణం ఉందని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప ఘటనపై పూర్తిస్థాయి పారదర్శక దర్యాప్తు జరిపించాలని, కేరళలో నిషేధించిన యస్ డి పి ఐ, పి ఎఫ్ ఐ సంస్థలపై విచారణ చేపట్టాలన్నారు. ఈ దాడులలో నిషేధిత మత సంస్థల ప్రమేయంపై ప్రత్యేక (సిట్) బృందాన్ని ఏర్పాటు చేసి విచారించాలన్నారు. సంఘటనకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు, కమ్యూనికేషన్ ప్రణాళిక అంశాలను పరిశీలించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుట్రలో పాల్గొన్న వారికి మద్దతుగా నిలిచిన రాజకీయ ప్రముఖులపై విచారణ జరుగుతుంది కోరారు. శాంతి భద్రతలకు బంధం కలుగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు జిల్లాలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను తగలబెట్టిన వారిపై విచారణ జరిపించి, కేసును మూసివేసిన పోలీస్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉద్ఘాటించారు. ప్రజా ఆస్తుల ధ్వంసం శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను చేసేవారిని మరియు ప్రోత్సహించే వారిని ప్రభుత్వం కట్టడి చేయాలన్నారు.

ఉర్దూ భాష అభివృద్ధికి కృషి

- రాష్ట్ర చైర్మన్ ఫారూఖ్ షిబ్లి

గుత్తి, మే 11 ప్రభాతవార్త

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ భాష అభివృద్ధికై ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షిబ్లి పేర్కొన్నారు. గుత్తి పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న సుహార్వదియా మదరసాలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అన్వర్ బాషాఖాదిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఉర్దూ సికో పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా ముస్లిం మైనార్టీ విద్యార్థుల అభివృద్ధి కొరకు కంప్యూటర్ శిక్షణ కేంద్రం మరియు లైబ్రరీ ఏర్పాటు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు రియాజ్, దస్తగిరి, కోశాధికారి నజీర్, గౌరవ సలహాదారులు ఇస్మాయిల్, ఎంపి బాషా, ఎస్ఎం రఫీ, కార్పెంటర్ బాషా, డిష్ అన్వర్, హెచ్ఎం రసూల్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

లేపాక్షి, మే 11 ప్రభాతవార్త

తీవ్రంగా గాయపడిన మహిళ

లేపాక్షి మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కర్ణాటక రాష్ట్రం గుండ్ల కొత్తూరుకు చెందిన రత్నమ్మ తన ద్విచక్రవాహనంపై హిందూపురం నుండి వస్తుండగా ఎస్సి కాలనీలోకి రాగానే కుక్క అడ్డురావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఆమె రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడింది. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పంచముఖి ఆంజినేయస్వామి విగ్రహం ప్రారంభం

అగళి, మే 11 ప్రభాతవార్త

పంచ ముఖి ఆంజినేయస్వామి విగ్రహం ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బొమ్మాసనపల్లి గేట్ వద్ద పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. వేకువజామునుంచే స్వామికి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం హాజరైన భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

సత్యమ్మ దేవత విగ్రహం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం

చెన్నేకొత్తపల్లి, మే 11 ప్రభాతవార్త

ప్రతిష్టించనున్న విగ్రహం

చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం గ్రామంలో సత్యమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సోమవారం ఉదయం గంగ పూజా, కలిశ స్థాపన, అంకురార్పణం వేదిక, ఆరాధన గణపతి, నవగ్రహవాస్తు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అమ్మవారికి పంచ గవ్యారాధన, పంచామృత్తాభిషేకం, చండీయాగం, అనంతరం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. తదుపరి బుధవారం యంత్రస్థాపన గర్త పూజ, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, జరుగుతుందన్నారు. తదుపరి సహస్ర నామ పారాయణం, బింబ దర్శనం జరుపబడును. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలియజేశారు.

రీ సర్వేపై ప్రజల అవగాహన నిమిత్తం అధికారుల ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, రైతులు నసనకోటలో రీసర్వేపై ర్యాలీ

రామగిరి, మే 11 ప్రభాతవార్త

మండలంలోని నసనకోట రెవిన్యూ గ్రామాలలో భూ రీసర్వేపై సోమవా రం నసనకోటలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. రీ సర్వేకు అందరు సహ కరించాలని, రైతులు తప్పని సరిగా వారి ఆధారాలతో వచ్చి భూములు రీసర్వేచేయించుకోవాలన్నారు. రీసర్వే ప్రాదాన్యత గురించి రైతులకు దీనివల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకేశవనాయుడు, సర్వేయర్ పద్మావతి, వీఆర్ మంజు, స్థానిక టీడీపీ నాయకులు రామ్మూరినాయుడు, శ్రీదరనాయుడు, ఎంపీటీసీ శ్రీనివాసులు, జేష్టగంగాధర,బోయనాగేంద్రకాంత,సురేశ్,శ్రీరాములు,పోతన్న పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారంకు చర్యలు

డి.హిరెహాళ్ మే 11 ప్రభాతవార్త

తాగునీటి సరఫరా కోసం బోరు తపిస్తున్న ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ

సత్యసాయి తాగునీటి సరఫర కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రజలకు తాగునీటి సమస్య ఉత్పన్నం కారాదన్న ఆలోచనతో సమస్య పరిష్కారం కు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినట్లు ఆర్ డబ్ల్యుఎస్ ఏ.ఈ. ధనుంజయ తెలిపారు. సోమవారం డి.హిరెహాళ్ మండలం గొడిశెలపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వ్యవసాయ బావితోపాటు, నూతనంగా బోరుబావి తవ్వించడం జరిగిందని ఈ రెండింటి ద్వారా తాగునీరు సరఫరా చేయనున్నట్లు ఆయన చెప్పారు. సత్యసాయి తాగునీటి ప్రాజెక్టు ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న గ్రామాలకు తాగునీటి సమస్య రాకుండ తావు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు తాగునీటి సమస్య ఇబ్బందులు తొలగించడం జరుగుతుందని ఏఈ చెప్పారు.

గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు

బెళుగుప్ప,మే 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షితంమాతృత్వ అభిమాన పథకం భాగంలో సోమవారం ప్రియాంక హిమబిందు అధ్యర్యంలో ప్రతి నెలగర్భవతుల ను గుర్తించి గర్భిణీ స్త్రీలను ప్రత్యేక పరీక్షలు పరీక్షించి వారికి రక్త శాతం బిపి పరీక్షలు చేయడం గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చు పోస్టికాహారం తాజా ఆకుకూరల తీసుకోవాలని ఆరోగ్య సలహాలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో కీర్తశేషులు పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు పాటిల్ కొండారెడ్డి వారి కుటుంబ సభ్యులు సందీప్ రెడ్డి ధనేశ్వరెడ్డి నరేశ్ మిత్రులు పాల్గొన్నారు 100. మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం ప్రతి నెల ఏర్పాటు చేస్తున్నారు ఈకార్యక్రమంలో. వెంకటరమణ పద్మావతి సరోజ విజయకుమార్ నాగమణి వైద్యసిబ్బంది. పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి

-సీపీఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి - చిన్నముష్టూరు గ్రామంవద్ద ఉపాధి హామీ పనుల పరిశీలన - కనీస సౌకర్యాలులేక ఇబ్బందులు పడుతున్నామన్న కూలీలు

ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి తదితరులు

గ్రామీణ ప్రజల జీవన భద్రతకు ప్రధాన ఆధారంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను (ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్) నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం మానుకొని కూలీల హక్కులను పరిరక్షించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంవద్ద జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్న రాయుడు తదితరులతో కలిసి పరిశీలించి కూలీలతో వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కూలీలు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలులేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మండుతున్న ఎండల్లో గంటల తరబడి పనిచేస్తున్న మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలకు తాగునీరు, నీడ సదుపాయం, మజ్జిగ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, విశ్రాంతి కేంద్రాలు వంటి వసతులు తప్పనిసరిగా కల్పించాల్సి ఉన్నా వాటి ఊసే లేదన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బ, డీ హైడ్రేషన్, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని పని ప్రదేశంలో వైద్య సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ 2005లో గ్రామీణ పేదల జీవనోపాధికై కమ్యూనిస్టు పార్టీల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం దేశంలో తొలిసారిగా పనిచేసే హక్కును చట్టబద్ధ హక్కుగా గుర్తించిందన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఈ పథకం ఆర్థిక భరోసాను ఇచ్చిందన్నారు. ముఖ్యంగా రైతు కూలీలు, భూమిలేని పేదలు, చిన్న, సన్నకారు రైతులు, వలస కూలీలు, మహిళలకు ఈ పథకం జీవనాధారంగా నిలిచిందన్నారు. అయితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, కూలీలకు చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన సాంకేతిక సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. నెటవర్క్ సమస్యలు, బయోమెట్రిక్ లోపాల కారణంగా పనిచేసిన కూలీల హాజరు నమోదు కాకపోవడవల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసిన తర్వాత 15 రోజుల్లోగా కూలీ చెల్లించాల్సిన చట్టపరమైన నిబంధన ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో వారాలు, నెలల తరబడి కూలీల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలేదన్నారు. దీంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఉపాధి హామీ పథకం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంక్షోభం, ఉపాధి కొరత, అకాల వర్షాలు, కరువు పరిస్థితుల మధ్య ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం 100 రోజుల ఉపాధిని కనీసం 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభలకు అధికారం ఇవ్వాలని, అవినీత అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ ద్వారా చెరువుల పునరుద్ధరణ, భూసార పరిరక్షణ, వర్షపునీటి సంరక్షణ, గ్రామీణ రహదారులు, పశుగ్రాస అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ పనులకు అనుసంధానం చేయాలన్నారు. కూలీల హక్కుల పరిరక్షణకు అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుల్తాన్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగేంద్ర, బసవరాజు, యువజన సంఘం నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

03ATP11_03ATP11.qxd 11-05-2026 PM 11:23 Page 1

21 నుండి జూన్ 4 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మే 11 ప్రభాతవార్త

జిల్లాలో ఈనెల 21 నుండి జూన్ 4 వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచ నలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15289 మంది కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 89 98 మంది దాకా పరీక్షలు వ్రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని అలాగే మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షల్లో పాల్గొం టారని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 45 పరీక్ష కేంద్రాలలో 45 మంది సూపర్వైజర్లు 2 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 4 సి ట్టింగ్స్ స్క్వాడ్లు, సీసీ కెమెరాల పర్యవేక్ష ణలో పరీక్షలు జరుగుతాయని దీనికి సంబంధించి పరీక్షలు సజావుగా జరిగే విధంగా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. విద్యార్థులు 1 గంట ముందు ఆ యా పరీక్ష కేంద్రా లకు హాజరుకావాలని సూచించారు. ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు జూన్ 5 న ఉదయం 10:00 నుండి 1 గంట వరకు జరుగుతా యని, పర్యావరణ విద్య జూన్ 6 న ఉదయం 10 గంటల నుండి1గంట వరకు నిర్వహిస్తారన్నారు. అలాగే ద్వితీయ సంవ త్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 న ప్రారంభమై 11వరకు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు మధ్యా హ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో నిర్వ హించడం జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డి ఆర్ ఓ మా లోల,ఇంటర్ మీడి యట్ ఆర్ ఐ ఓ వెంకట రమణ నాయక్, డి ఈ ఓ ప్రసాద్ బాబు, ఇన్చార్జ్ డిఎం హెచ్ఓ డా.శ్రీనివాస రెడ్డి , ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిఐపిఆర్ఓ బాలకొం డయ్య, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శేషాద్రి, అసిస్టెంట్ పోస్టల్ అధికారి నూరుల్లా, డి ఈ సి సభ్యులు కృష్ణ మూర్తి, సలాబాయి, వెంకట స్వామి,వివిధ శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

- ఎంఈఓ జయానాయక్ - 'పది' ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

నగదు పురస్కారాన్ని అందజేస్తున్న దృశ్యం

పామిడి, మే 11 ప్రభాతవార్త

విద్యతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఎంఈఓ జయానాయక్ పేర్కొ న్నారు. ఎంఈఓ జయానాయక్ తన తండ్రి జ్ఞాపకార్థం 'పది' విజేతలైన విద్యా ర్థులకు సోమవారం మండల వనరుల కేంద్రం నందు నగదును అందజేసి ప్రోత్సహించారు. ఈసందర్భంగా విద్యాభివృద్ధికి చేయూతను అందిస్తానమ తెలిపారు. ప్రతిఏటా మండల పాఠశాల స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు బహుమతులన అందజేయటం జరుగుతుందన్నారు. డీవైఈఓ లక్ష్మన్న మాట్లాడుతూ ఎంఈఓ జయానాయక్ తన తండ్రి జ్ఞాప కార్థం 'పది' పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను ప్రధానం చేస్తుండటం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రపంచాన్ని శాశించగలిగిన ఆయుధం చదువు ఒక్కటే అని అంటువంటి లక్ష్యం నెరవేరా లంటే విద్యకు ఉన్న విలువ గురించి ప్రతిఒక్కరిలో అవగాహన కల్పించాల్సి న అవసరం ఎంతైనావుందన్నారు. విద్యతోనే దేశప్రగతి సాధ్యమవు తుందని తెలియజేస్తూ పాఠశాల స్థాయిలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ఒక్కొక్క రికి రూ.1000, మండల స్థాయిలో రూ.4000 చొప్పున నగదు పుర స్కారాన్ని అందజేశారు. ఈకార్య క్రమంలో ఎంఈఓ-2 సత్యనారా యణ, టిసిజిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం రాంకుమార్, జడ్పీ హెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం శ్యామల, ఎద్దులపల్లి సోషియల్ ఉపాధ్యాయుడు బాష్క ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓ... కూటమి ప్రభుత్వమా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఏది..? ఇన్సూరెన్స్ ఏది..?

మామిడికి కనీస ధర లేదు హార్టికల్చర్ నిర్మూలనం

నార్పల మే 11, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నష్టపోయిన రైతులకు పంట నష్టం పరిహా రం చెల్లించాలని, అనంత రైతులను ఆదుకోవాలని కార్యక్రమంలో నార్పల కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఓ..! కూటమి ప్రభుత్వమా..! రైతులకు ఇన్సూరెన్స్ ఏది..? ఇన్పుట్ సబ్సిడీ ఏది..? అని ప్రశ్నించారు. హెచ్ ఎల్ సి కెనాల్ కింద ఉన్నటువంటి గ్రామాలు కోటంక, మర్తాడు, దిగుమర్రి, తుంపెర లో ఉన్న చీని చెట్ల నిట్ట నిలువున ఎండిపోయాయన్నారు.

ఆ చెట్లకు ఉన్న కాయలను పీక్కుందామనుకుంటే ఆ కాయలు తరం అయ్యే పరిస్థితి లేదన్నారు. కూట మి ప్రభుత్వం ఈ జిల్లా ని హార్టికల్చర్ హబ్ చేస్తామని చెప్పి, హార్టికల్చర్ ను నిర్మూలం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పంట ఎండిపోయిన దానికి ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదు,అలాగే ప్రభుత్వం చెల్లిం చాల్సిన ఇన్సూరెన్స్ కూడా చెల్లించలేదన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి హయా ంలో ఇన్సూరెన్స్ తుచా తప్పకుండా ప్రభుత్వమే చెల్లించేదన్నారు. అదే విధంగా ఇన్పుట్ సబ్సిడీ రబీ కి అయితే రబీ కి, ఖరీఫ్ అయితే ఖరీఫ్ కి పంట నష్టపోతే వైయస్సార్ ప్రభుత్వం మూడు నెలల్లోనే పంట నష్ట పరిహారం చెల్లించేదన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మామిడి పం టకు మండిల్లో కనీసం టన్నుకు 20,000 కూడా పలకకపోవడం ఇంతకంటే దరిద్రమైన పరిస్థితి రైతులకు ఉంటుందని అన్నారు . కూటమి ప్రభుత్వం అలవంబిస్తున్న విధానాల వలన రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారు అన్నారు. జిల్లాలో సాగు చేస్తున్న ప్రతి రైతులకు రక్షక నీటి తడులతోపాటు నష్టపరిహారం చెల్లించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోలేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

కదిరిలో..నకిలీ పాసు పుస్తకాలు కలకలం...

- గత వైసిపి ప్రభుత్వం లో నకిలీ పాస్ పుస్తకాలు మంజూరు..- రుణం కోసం వెళ్లడంతో బయటపడిన పాస్ పుస్తకాల వ్యవహారం - తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన బాధిత రైతులు

నకిలీ పాసు పుస్తకాలను చూపుతున్న రైతులు

కదిరి, మే 11 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలం ముత్యాల చెరువు పంచాయతీలో నకిలీ పటా ్టదారు పాసుపుస్తకాలు కలకలం రేపింది. గత వైసిపి ప్రభుత్వంలో పేదల కోసం భూ పంపిణీ కార్యక్రమంలో వైసీపీ నేతలు బరితెగించి నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించి లబ్ధిదారులకు అందజేశారు. ముత్యాల చెరువు పంచాయతీలోని నల్లగుట్ట తండా, చిగురుమాని తండాలో పదిమంది లబ్ధిదారుల దగ్గర లక్షల రూపాయలు తీసుకొని నకిలీ పట్టాదారు పాసుపు స్తకాలు అందజేశారు అయితే బ్యాంకులో రుణం కోసం వెళ్ళిన రైతులు డాక్యుమెంట్లను పరిశీలించిన అధికారులు నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలుగా గుర్తించారు. మోసపోయమని గ్రహించిన రైతులు సోమవా రం కదిరి తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. పాస్ పుస్తకాలను పరిశీలించిన తహసిల్దార్ ఫేక్‌గా గుర్తించారు. అయితే తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. కాగా ము త్యాల చెరువు పంచాయతీకి చెం దిన వైసిపి కీలక నేత నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించడంలో కీలకపాత్ర పోషి ంచినట్లు ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. గత వైసిపి ప్రభు త్వంలో భూ పంపిణీలో పెద్ద ఎత్తున భూ అక్రమాలకు ఈ నేత పాల్పడినట్లు తెలుస్తు న్న ది. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలిస్తే మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు బ యటపడే అవకాశం ఉందన్న అభిప్రాయా లు వ్యక్తం అవుతున్నాయి.

నేడు..వైఎస్.జగన్ పామిడి రాక

అనంతపురం సిటీ, మే 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళ వారం పామిడికి రానున్నారు. ఇటీవల ఎమ్మెల్సీ మధుసూధన్ కుమారుడితో మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ వీరాంజినేయులు కుమార్తె, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత వివాహం తిరుపతిలో జరిగింది. వివాహ రిసెప్షన్‌ను మంగళవారం పామిడిలోని వీరాంజినేయులు నివాసం వద్ద ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారు. ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో ఉదయం 11:10 గంటలకు పామిడిలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రిసెప్షన్ వేదికకు చేరుకుని నూతన వధువరులను ఆశీర్వదించనున్నారు. మా జీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సోమవారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌తో కలిసి హెలీప్యాడ్, రిసెప్షన్ వేదిక ప్రాంగణాన్ని పరిశీలించారు. ఏర్పాట్ల గురించ ఎమ్మెల్సీ మధు సూధన్, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులుతో చర్చించారు. అంతకు మునుపు నూతన వధువ వు లిఖితను వారు ఆశీర్వదిం చారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, వైసిపి నేతలు గోకుళ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి సైతం నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పామిడి రానున్న నేపథ్యంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పామిడికి తరలి రానున్నారు.

చేదు నిజం పుస్తక వితరణ


పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం


గ్రంథాలయానికి చేదు నిజం పుస్తకాలను వితరణ చేస్తున్న దృశ్యం

అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో

తరిమెల అమరనాథరెడ్డి రచించిన 15వ పుస్తకం " చేదు నిజం" 80 కాపీలు జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సోమవారం వితరణ చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ వడ్డే వెంకట్, విశిష్ట అతిథిగా అనంతమాలతి హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ ప్రసంగిస్తూ.. తరిమెల అమర్నాథరెడ్డి 15వ పుస్తకం చేదు నిజం నేడు గ్రంథా లయానికి వితరణగా ఇవ్వడం జరిగినది. గతంలో ఆయన ప్రచురించి నపుస్తకాలు ప్రతిసారి గ్రంథాలయానికి 100 కాపీలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. తాను చైర్మన్ పదవి బాధ్యత తీసుకున్న కొత్తలో "కాసేపు నవ్వుకుందాం" అనే సందేశాత్మక హాస్య పుస్తకం ఇవ్వడం జరిగినదని ఆయన ప్రచురించిన వితరణగా ఇచ్చిన ప్రతి పుస్తకము జిల్లాలోని అన్ని గ్రంథాల యాలలో పాఠకులకు అందుబాటులో ఉంచామని ఇదేవిధంగా తన జీవితంలో ఇంకా ముందు సమాజ హితం కొరకుగ్రంథాలు రచించి సమాజానికి అందజే యాలని కోరారు. మరో విశిష్ట అతిథి అనంత మాలతి పాల్గొని తన ప్రసం గంలో అమరనాథ రెడ్డి రచనలు అనంతపురం మాండలికంలో పేదవానికి సులువుగా అర్థమయ్యే విధంగా ఉంటా యని ఆయన రచించిన ప్రతి అక్షరం లోనూ ప్రతి పదంలోనూ ఖచ్చితమైన అర్థవంతమైన సందేశం ఉంటుందని " కరువు, పరువు" రైతుల్ని ఏ విధంగా చంపుతాయో కొత్త పంట చదివితే అర్థమవుతుందని ఆయన రచనలు పేదోని చుట్టూ ఉన్న సమస్యలు పరిష్కార మార్గాలు అన్వేషించి మరీ సమాధానాలు చక్కటి విశ్లేషణతో ఉంటాయని అందుకే ప్రజలందరూ తప్పక చదవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానవత కో కన్వీనర్ సలీం మాలిక్, గ్రంథాలయ ఇన్చార్జ్ సెక్రటరీ కమన్న, డిప్యూటీ సెక్రటరీ గోవిందు, తెలుగు వెలుగు సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు టీవీ రెడ్డి, ప్రముఖ అడ్వకేట్ సైఫుద్దీన్, ప్రముఖ రచయిత తెలుగు పండితులు రియాజుద్దీన్, విశ్రాంత విద్యుత్ శాఖ ఇంజనీర్ జలీల్ అహ్మద్ గ్రంథాలయ, మహిళా గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు వృథా కాకుండా కాలువలు మరమ్మత్తులు

- బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి

కాలువను పరిశీలిస్తున్న బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల, మే 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం గ్రామంలో వృషస్సంగముని కొండపై నుంచి వచ్చే వర్షపు నీరు ఈస్ట్ నర్సాపురం కొండకు వెళ్లే కాలువ తెగిపోవడంతో నీరు వృథా అవుతున్నట్లు గ్రామస్తులు తెలిపినట్లు బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి తెలిపారు. అందువలన సోమవారం కాలవను పరిశీలించి వర్షపు నీరు వృథా కాకుండా కుంటలకి చేరే విధంగా కాలవలకు మరమ్మత్తు చేపట్టాలని నిర్ణయించినట్లు, ఇందుకోసం అవసరమైన సామాగ్రిని గ్రామస్తుల సహకారంతో చేర్చి మరమ్మత్తు పనులు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలవ పునరుద్దరణ పూర్తి అయితే వర్షపు నీరు కుంటలోకి చేరి భూ గర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు.

హైకోర్టును ఆశ్రయించిన ఉద్యోగులను యథావిధిగా కొనసాగించాలని న్యాయస్థానం ఆదేశం హర్షనీయం

మహిళా కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 11 ప్రభాతవార్త

హైకోర్టును ఆశ్రయించిన ఉద్యోగులను యథావిధిగా కొనసాగించాలని న్యాయస్థానం ఆదేశించినట్లు ఉద్యోగ సంఘాలు ఎపి, ఎస్ఎస్ఎ, కెజిబివి ఎంప్లాయిస్ ఫోరం జెఎసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ఎఐటియుసి, ఎఐఎస్ఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యా ప్తంగా కేజీబీవీలలో కొనసాగుతున్న టీచింగ్ సిబ్బంది బదిలీల అంశం తెలియ జేస్తూ.. ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారిక మార్గదర్శకాలు లేకుండా కేవలం మౌఖిక ఆదేశాలతో బదిలీల ప్రక్రియను ప్రారంభించడం సరైన విధానం కాదని ఉద్యోగ సంఘాలు మొదటి నుంచే అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వారు తెలియజేశారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో సైన్స్ సెంటర్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు చోటుచేసు కోగా ఉదయం నుంచి సాయంత్రం నాలుగు వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవడంతో, జిల్లా కలెక్టరేట్‌లో స్వయానా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో బదిలీలు నిర్వహించారు. ఇష్టపూర్వకంగా బదిలీలు కోరు కున్న వారికి మాత్రమే బదిలీలు నిర్వహిం చబడగా, అంగీకారం లేని ఉద్యోగులు కౌన్సిలింగ్‌ను బహి ష్కరించి వెళ్లిపోయారు. దీంతో న్యాయం కోసం బాధిత ఉద్యో గులు హైకోర్టును ఆశ్ర యిం చారు. డబ్ల్యూ పి.140 87/2026పై హైకోర్టు శుక్రవా రం విచారణ నిర్వహించింది. విచారణ సంద ర్భంగా న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్ ధర్మాసనం, కోర్టును ఆశ్రయించిన ఉద్యోగు లను వారి ప్రస్తుత స్థా నాల్లో యథావిధిగా కొనసాగిం చాలని, వారి స్థానాలను ఇతరులతో భర్తీ చేయరాదని సూచిం చినట్లు సమాచారం. ఈ కేసును ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న మొత్తం 41 మంది ఉద్యోగులు దాఖలు చేశారు. వీరిలో 14 మంది ప్రిన్సిపల్స్, 27 మంది సిఆర్‌టి ఉన్నారు. హైకోర్టు పూర్తి జడ్జిమెంట్ కాపీ అందిన వెంటనే సంబంధిత జిల్లా అధికారులకు సమర్పించడం జరుగుతుంది. ఈ పరిణామంతో ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమైంది. చివరికి న్యాయం గెలిచిందని, ఉద్యోగుల హక్కులను హైకోర్టు పరిరక్షించిందని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ఎఐటియుసి, ఎఐఎస్ఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలకు ఎపి, ఎస్ఎస్ఎ, కెజిబివి ఎంప్లాయిస్ ఫోరం జెఎసి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేసి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి - యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 11 ప్రభాతవార్త

ఎం.టీ.ఎస్ ఉపాధ్యాయులు వారిని రెగ్యులర్ చేయాలని వారికి అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని ఉదయం 10 గంటలకు డి.ఇ.ఓ ఆఫీసు నుండి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయమునకు వెళ్లి అక్కడ కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. యు.టి.ఎఫ్. జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఉపాధ్యాయులతో ప్రభుత్వం ఇలా వెట్టి చాకిరి చేయించుకోవడం ఉపాధ్యాయ వృత్తిని అగౌరపరచడం అవుతుందని అన్నారు. వీరికి డిఎస్సీ 1998లోను, డిఎస్సీ 2008 వాళ్లకు 2008 లోనే ఇవ్వకుండా ప్రభుత్వం చేసిన తప్పిదాలకు వీరికి వీరి కుటుంబాలకు తీవ్ర అన్యాయం, నష్టం జరిగింది. అప్పుడే నియామక పత్రాలు ఇచ్చి ఉంటే వారి కుటుంబాలు ఇప్పటికే ఎంతో గౌరవంగా సమాజం లో జీవనం సాగించేవారు.

కానీ 2008 డీఎస్సీ వారికి సెలక్షన్ రోజు ఉన్నట్లు ఉండి 30శాతం ఎస్‌జి టిలకు, 70శాతం బి.ఎడ్ వాళ్లకు అని ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉత్త ర్వులు ఇవ్వడం ద్వారా మెరిట్ ఉన్న వారు 30 శాతం బిఈడి చేసిన వారు మి గిలినటు వంటి సందర్భం ఇప్పటికైనా వీ రు రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది ఉన్నారు వీరికి వెంటనే ప్రభుత్వం రెగ్యు లర్ చేసి వారికి రావలసిన సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడాలని యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య జిల్లా రాష్ట్ర కార్య దర్శి దేవేంద్రమ్మ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబెర్ రమణయ్య గౌరవాధ్యక్షులు వెంకటరామరెడ్డి సహా అధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు తెలియజేశారు.

కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి తనం.. చోద్యం చూస్తున్న విద్యా శాఖ


డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 11 ప్రభాతవార్త

కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి తనం కనిపిస్తున్నా..కనిపించనట్లు వ్యవహరిస్తూ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరి స్తున్నారని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబిలేసు పేర్కొన్నారు. ఈ సం దర్భంగా సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాన్ ప్రాఫిటబుల్ విద్యను ప్రస్తుతం కార్పొరేట్ విద్యా సంస్థలు బజారులో అంగడి సరుకు లా మార్చే శారని పేర్కొన్నారు. పుస్తకాలు కొనలంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు హుకుం జారీ చేస్తున్నారన్నారు. ఇదేం కర్మరా దేవుడా అంటున్న తల్లిదం డ్రులు వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ పుస్తకాలను కొనాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. ఉన్నతాధికారులకు తల్లిదండ్రులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదంటే దాని అర్థం.. వారు మామూళ్ల మత్తు లో జోగుతున్నారనేకదా అని ఆయ న అన్నారు. ఇది ఇలాగే కొనసా గితే ..పేదలు విద్యకు దూరమ య్యే పరిస్థితి ఏర్పడు తుందని వెంటనే చర్యలు చేప ట్టాకపోతే పెద్ద ఎత్తున ఉద్య మిస్తామం టూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

నీటిలో మునిగి యువకుడు మృతి

నీటిలో మునిగి మృతి చెందిన నాసిర్

కదిరి, మే 11 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని నిజాంవల్లి కోట్రస్‌కు చెందిన నాసిర్(40) అనే యువకుడు సోమవారం అన్నమయ్య జిల్లా గాలివీడు సమీపంలోని వెలిగల్లు ప్రాజెక్టు వద్ద నీటిలో మునిగి మరణించినట్లు బంధువులు తెలిపారు. బంధువులు, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. సంఘటనా స్థలానికి గాలివీడు పోలీసులు చేరుకుని మృతదేహాన్ని నీటిలో నుంచి బయటకు తీసి పంచనామ నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వివరాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మే 11 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లాకు చెందిన రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి చెరుకూరు నవీన్ వివాహానికి సోమవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరై నూతన వధువరులను ఆశీర్వదిం చారు. ఆమె వెంట అనంతపురం జిల్లా మాజీ టిడిపి ఉపాధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటి సి ఆలం వెంకట నరసనాయుడు, జిసి బాబు తదితరులు పాల్గొన్నారు.

వరి గడ్డి వామి దగ్ధం


కాలుతున్న వరి గడ్డి వామి

శింగనమల, మే 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెక్రాయుపేట గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జాతీయ రహదారి పక్కనే అదే గ్రామానికి చెందిన రైతు గోపాల్‌రెడ్డికి చెందిన 8 ఎకరాల్లోని గడ్డివామి జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన 8 ఎకరాల గడ్డి వామితోపాటు వేరు శనగ పొట్టు వామి అగ్నికి ఆహుత ైంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎనుములను జీవనాధారంగా పెట్టుకుని జీవిస్తున్నా మని, వరిగడ్డి వామి కాలిపోవడంతో వాటికి మేత ఇబ్బంది ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కెయస్‌యన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా


జాబ్ మేళా నిర్వాహణపై మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

అనంతపురం, మే 11 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వరంలో ఈ నెల 14న కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కోసం ఉద్యోగమేళా నిర్వహించుతున్నట్లు కె.యస్.యన్ ప్రభుత్వ మహిళ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డా.పోతు ప్రగతి తెలిపారు. ఉన్నత విద్యామండలి ప్రణాళిక ప్రకారం ఉద్యోగమేళ నిర్వహించ బడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ ఉద్యోగమేళాలో కళాశాలలోని తృతీయ సంవత్సరం విద్యార్థినులతో పాటు, ఇతర నిరుద్యోగులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని జె.కె.సి ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ అనూరాధ తెలిపారు. ఈ ఉద్యోగమేళాకి 11 కంపెనీలు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

సిడిపిఓ కార్యాలయం మండల కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోండి - తహశీల్దార్‌కు విన్నవించిన ఆర్‌సీపి


తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్సీపి నాయకులు

ఒబుళదేవరచెరువు, మే 11, ప్రభాతవార్త : చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్(సిడిపిఓ) కార్యాలయం మండల కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ శ్రీనివా సరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. మండల కేంద్రానికి దూరంగా సిడిపిఓ కార్యాలయం ఉడడంతో ఇటు ప్రజలకు అటు అంగన్‌వాడీ కార్యకర్తలకు చాలా ఇబ్బంది ఉందన్నారు. అండర్ గ్రౌండ్‌లో కార్యాకలాపాలు నిర్వహిస్తుండడంతో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు చిమ్మచీకట్లు కమ్ముకుంటున్నాయన్నారు. ఇంటర్‌నెట్ కూడా సరిగా అందకపోడం మరొక ఇబ్బందిగా మారిందన్నారు. దీంతో ఆన్‌లైన్ సేవలకు తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కార్యాలయం మార్పుచేయకుండా అక్కడే కొనసాగించడం పలు అనుమానాలకు తావుఇస్తోందన్నారు. పలుమార్లు సిడీపిఓ కార్యాలయం మార్చాలని వినతులు ఇచ్చినా కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు ఇదే విధమైన వైఖరి ప్రదర్శిస్తే సిడిపిఓ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు అందుబాటులో కార్యాలయం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపి డివిజన్ కార్యదర్శి మున్నా, నాయకులు శ్రీనివాసులు, సత్యప్ప, వెంకటేష్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒరిగితే కాదు వేర్లు పూర్తిగా బయటకి రావాలట

ఒరిగిన చెట్లను చూపుతున్న బాధితురాలు వెంకటలక్ష్మి

యాడికి(తాడిపత్రి), మే11, ప్రభాతవార్త:

ఆదివారం సాయంత్రం ఏర్పడిన ఈదురు గాలులకు ఉద్యానవన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పండ్లతోటల్లోని చెట్లు నేలకొరిగి అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉపశమనం అందదని తెలిసినా ఆశచావని అన్నదాతలు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఆ విధంగానే మండల పరిధిలోని దైవాలమడుగుకు చెందిన వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులు కూడా ఉద్యానవన అధికారులకు తమ పరిస్థితిని వివరించారు. తాము 1.66 ఎకరాల్లో నిమ్మపంట సాగు చేసుకుంటున్నామని, ఈదురు గాలులకు దాదాపు 100 చెట్లు పూర్తిగా నేలకొరిగి పోయాయని సదరు అధికారికి విన్నవించుకున్నారు. తమరు వచ్చి ఒకసారి తాను నష్టపోయిన పంటను పరిశీలించమని వేడుకోగా ఆ అధికారి నుంచి వెలువడిన సమాధానం గోరుచుట్టుపై రోకటి పోటును తలపించిందని వారు వాపోతున్నారు. 100 కాకుంటే ఎన్ని చెట్లైనా సరే పూర్తిగా ఒరిగితే కాదు వాటి వేర్లు పూర్తిగా బయటికి వస్తేనే నష్టపోయినట్లుగా పరిగణిస్తామంటూ ఆ ఉద్యానవన అధికారి పరిశీలనకు రాకుండానే సమాధానం ఇవ్వడం తమను మరింత బాధించిందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

నేడు హనుమద్ జయంతి వేడుకలు

ఆంజనేయస్వామి

తాడిపత్రిఅర్బన్, మే 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని కడప రోడ్డులో వెలసిన యోగి వేమన ఆశ్రమంలో మంగళవారం హనుమద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి తెలి పారు. ఇందులో భాగంగా హనుమద్ వ్రతం, హోమ ము, భజన, సుందరకాండ ప్రవచనము నిర్వహిం చను న్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయ నున్నారు. కావునా భక్తులు తరలివచ్చి హనుమద్ జయం తి వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని విష్ణుస్వామి తెలియచేశారు.

ఉపాధి సరే సౌకర్యాలు ఎక్కడ..?

ఉపాధి కూలీలకు సౌకర్యాల కరువు - మండే ఎండలకు భయపడి పనులకు దూరం అవుతున్న కూలీలు
కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం చెబుతున్నా, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

బ్రహ్మసముద్రం, మే 11 ప్రభాతవార్త

నింగి నుంచి నిప్పులు కురుస్తున్న వేళ చెమట చుక్కను చిందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్న ఉపాధి హామీ కూలీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ప్రభుత్వం కాగితాల మీద కల్పించే వేసవి ఉపశమన చర్యలు క్షేత్రస్థాయిలో ఎండమావులనే తలపిస్తున్నాయి. నీడ లేని పని గొంతు తడవని వైనం ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నా పనులు జరిగే చోట కనీసం టెంట్లు నీడ సౌకర్యం ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. చెట్ల కింద సేదతీరదామన్నా కొన్ని ప్రాంతాల్లో మోడి చెట్లు తప్ప పచ్చని ఛాయ లేదు. మజ్జిగ మాట దేవుడెరుగు వడ దెబ్బ తగలకుండా కూలీలకు మజ్జిగ పంపిణీ చేయాల్సి ఉన్నా, అవి ఎక్కడా పంపిణీ కావడం లేదు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా కూలీలే స్వయంగా చూసుకోవాల్సి వస్తోంది. పాత పనిముట్లతోనే కుస్తీ పని చేయ దానికి అవసరమైన కొత్త పనిముట్లు అందజేయాల్సి ఉండగా పాతపడి పోయిన, విరిగిపోయిన పారలు, గంపలతోనే కూలీలు అవస్థలు పడుతు న్నారు. దీనివల్ల పని వేగం తగ్గడమే కాకుండా కూలీల శ్రమ రెట్టింపవు తోంది. అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం మా ప్రాణాలంటే అధికారులకు లెక్క లేదు అని ఒక కూలీ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రతి పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలి. రోజూ ఉదయం 10 గంటల కల్లా

ఉపాధి కూలీలు

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలి. ప్రతి కూలీకి అవసరమైన కొత్త పనిముట్లు వెంటనే అందజేయాలి పని స్థలంలో ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి. కూలీల కష్టార్జితంతో గణాంకాలు చూపిస్తున్న అధికారులు, వారి కనీస అవసరాలను తీర్చడంలో ఎందుకు వెనకాడుతు న్నారు అధికారులకు ఉపాధి హామీలు దోచుకోవడం పైన ఉన్న శ్రద్ధ కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి, కూలీల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ఈ వేసవి ఎండలు సామాన్య కూలీల పాలిట శాపంగా మారే ప్రమాదం ఉంది ఇప్పటికైనా అధికారుల్లో స్పందన వచ్చి కూలీల కష్టాలు తీర్చుతారా వేచి చూడాలి

కూటమి ప్రభుత్వం దృష్టికి గిరిజన సమస్యలు - బిజెపి ఎస్.టి. మోర్చా జిల్లా అధ్యక్షులు

హిందూపురం, మే 11 ప్రభాతవార్త

గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి పార్టీ అధిష్టానంతో కలిసి కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అర్జున్ నాయక్ వెల్లడించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎరుకలు, లంబాడీలు, సంచార జాతులు మొదలగు వర్గాలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి సూచనలతో ముందుకు వెళ్తామని పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ ఫలాలను ఎస్టి లకు చేరేలా కృషి చేయడం, మరోవైపు ఇప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిపై నివేదిక రూపొంది స్తామని చెప్పారు. కాగా ముదిగుబ్బ మండలం పూజారి తాండలో బొజ్జే నాయక్, తులసి బాయి దంపతులకు జన్మించిన అర్జున్ నాయక్ తన బాల్యంలోనే 1993 సంవత్సరం నుండి ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అనుసరించారు. తదుపరి హిందూపు రంలో స్థిరపడి భారతీయ జనతా పార్టీలో చుర ుకైన యువ నేతగా గుర్తింపు పొందారు. పెద్ద సం ఖ్యలో పార్టీ సభ్యత్వాలను చేయడంతో ఆయన కృషిని గుర్తించిన అధిష్టానం 2023లో హిందూపురం పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసింది. విజయవంతంగా మూడేళ్ల పాటు అర్జున్ నాయక్ పనిచేయడంతో సత్యసాయి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్ష పదవి వరించింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పెద్దలు ఆదేశిస్తే బిజెపి సహా కూటమి పార్టీ ఎస్టీ అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

అర్జున్ నాయక్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు వెంటనే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మే 11 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 494 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు.

సకాలంలో గడువులోపు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నా రు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, పెండింగ్ ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిపిఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

సమ్మర్ క్యాంపులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైమ్, మే 11 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమ్మర్ క్యాంపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో పీటీసీ మైదానంలో వేసవి శిక్షణ శిబిరాలు నడుస్తున్నాయి. వీటిని సోమవారం ఉదయం 6 గంటలకే ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శిక్షణ శిబిరాలకు ఎంతమంది విద్యార్థులు హాజరవుతున్నారు. కోచ్‌లు సరిగా వస్తున్నారా లేదా వంటి అంశాల గురించి ఆరా తీశారు. కాసేపు పిల్లలతో మాట్లాడుతూ సరదాగా ఆటలాడారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఈ శిబిరాలను ఏర్పాటు చేసిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాకర్స్, యోగా చేస్తున్న వారితో ఎమ్మెల్యే మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఇక్కడ ఉన్న జిమ్‌లో పరికరాలు దెబ్బతిన్నాయని.. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాటిని త్వరలోనే మరమ్మతులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు క్రీడ ల్లో శిక్షణ ఇవ్వాలన్న ఉద్దేశంతో సమ్మర్ క్యాంపుల ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభు త్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం ఇలాంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తోందని చెప్పారు. మైదాన ంలో ప్రస్తుతం 3వేలమంది ప్రతిరోజు వాకింగ్, యోగా వంటివి చేస్తున్నారన్నారు.

కాంప్ విద్యార్థులతో ఎమ్మెల్యే దగ్గుబాటి

లేపాక్షిలో మరో వసతి గృహం ఏర్పాటు చేయండి

- రాష్ట్ర టూరిజం శాఖ సమావేశంలో డైరెక్టర్ జయప్ప

మాట్లాడుతున్న టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప

లేపాక్షి, మే 11 ప్రభాతవార్త

శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షిలో ప్రస్తుతం రాష్ట్ర టూరిజంలో ఉన్న గదులు సరిపోవని మరో 10 అదనపు గదులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప ఏపీటీడీసీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం విజయవాడ టూరిజం కార్యాలయంలో చైర్మన్ డైరెక్టర్లు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో జయప్ప మాట్లాడుతూ లేపాక్షి ప్రస్తుతం పర్యాటకులతో సందడిగా మారుతోందని వసతి గదులు తక్కువ ఉండడంతో వచ్చిన పర్యాటకులు హిందూపురం, బాగేపల్లి ప్రాంతాలలో రాత్రి బస చేసి లేపాక్షికి రావడం జరుగుతోందన్నారు. వెంటనే టూరిజం శాఖ నుండి వసతి గదులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న టూరిజం గదులపై మరో ఎనిమిది గదుల నిర్మాణానికి నిధులు విడుదలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలియజేయడంతో స్పందించిన జయప్ప ప్రస్తుతం ఉన్న టూరిజం గదులపై అదనపు గదులు నిర్మించడానికి పురా వస్తు శాఖ అధికారులు అనుమతులు ఇవ్వలేదని వసతిగృహానికి పక్కనే నంది విగ్రహం ఉండడంతో కట్టడాలు నిర్మించడం నిషేధమని అధికారులు తెలిపినట్లు ఆయన టూరిజం అధికారులకు సూచించారు. అయితే టూరిజం వెనుక భాగంలో వసతిగృహానికి అనువైన స్థలం ఉందని వెంటనే అక్కడ నిర్మా ణానికి అవసరమైన చర్యలు చేపట్టా లని జయప్ప కోరారు. దానిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఉన్నతాధికారులు త్వరలోనే స్థలాన్ని పరిశీలించి పర్యాటకులకు అనుకూలంగా మంచి వసతి గదులు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. దీనిపై రాష్ట్ర అధికారులు చైర్మన్ డైరెక్టర్లకు జయప్ప కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం - పోలీస్ పీజీఆర్ఎస్ కు 126 పిటిషన్లు

అనంతపురం క్రైమ్ మే 11 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 126 పిటిషన్లు నమోదయ్యాయి. ప్రతి పిటిషనర్ సమస్యను ఓపికగా విన్న ఎస్పీ వాటిని తక్షణమే పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఇస్కాన్ సంస్థ సహకారంతో జిల్లా పోలీస్ యంత్రాంగం ఉచిత భోజన ఏర్పాట్లు చేసింది. మానవీయ కోణంలో పోలీసు అధికారులే స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించారు. పోలీసుల ఆతిథ్యం, సమస్యల పట్ల వారి సానుకూల స్పందనపై ప్రజలు కృతజ్ఞతలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అనం తపురం మహి ళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలను వింటున్న జిల్లా ఎస్పి జగదీష్

అన్నదాత ఆక్రందనలు పట్టని కూటమి ప్రభుత్వం

- కరువు కాటకాలు ముంచుకొస్తున్న కనికరించే నాథుడేడి - కలెక్టర్ కార్యాలయం ముందు రైతన్నల ఆత్మగౌరవం కోసం మహాధర్నాలో డాక్టర్ సాకే శైలజానాథ్

శింగనమల, మే 11 ప్రభాతవార్త

జిల్లాలో రైతుల సమస్యలు వారు పడుతున్న ఇబ్బందులను ఈ ప్రభుత్వానికి తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ ఆధ్వర్యం లో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన రైతన్నలతో మహాధర్నా నిర్వహించారు. నీరు లేక ఎండిన చీనీ చెట్లు, గిట్టుబాటు ధరలు లేక ఉన్న పంటలను కలెక్టర్ కార్యాలయం ముందు ఉంచి నిరసన తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముఖ్యభూమిక పోషించే వ్యవసాయ రంగం అన్నం పెట్టే రైతన్న ఆపన్న హస్తం కోసం దిక్కుతోచని స్థితిలో ఎదురు చూస్తున్న పరిస్థితిని నేడు ఈ రాష్ట్రంలో చూస్తున్నామని, ఈ జిల్లాలో రైతన్న ఒక విధమైన వాతావరణ పరిస్థితుల మధ్య వ్యవసాయం చేస్తున్నాడు. కానీ గత రెండు సంవత్సరాలుగా రైతాంగాన్ని పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం విస్మరించిందనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయలేదు, తీవ్రమైన ఎరువుల కొరత, పండించిన పంటలకు సరైన మద్దతు ధర లేకపోవడం, పెట్టుబడి భారం పెరిగిపోయి, కోత కోసిన పంటలను దళారుల చేతుల్లో పెట్టి రైతు అప్పులు పాలు వుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఈ జిల్లాలో రైతాంగం అత్యధికంగా సాగు చేసే పంటల్లో మొక్కజొన్న పంట ప్రధానమైనదని, రబి, ఖరీఫ్ సీజన్‌లో 70 వేల హెక్టార్లలో సాగు చేశారని, ప్రభుత్వ మద్దతు ధర 2400 ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను కొన్నపాపన పోలేదు. రైతులకు అందాల్సిన రాయితీలు సకాలంలో అందక రైతన్నల పంట కోత రుణ బాధల ఆర్తనాదాలు, ఆ

జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

ఎండిన మొక్కజొన్న పంటను చూపుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

రైతన్నల ప్రాణాలు హరిస్తున్నాయని విమర్శిం చారు. సకాలంలో పంటలు చేతికి రాక పంట నష్టపోతే పంటల భీమా పరిహారం కూడా చెల్లించలేని ప్రభుత్వాన్ని ప్రస్తుతం చూస్తున్నామన్నారు. మొక్కజొన్న, చీని, అరటి, వరి పంటలకు ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని, ప్రతి పంటకు ఇన్సురెన్స్ కల్పించి నష్టపో యిన రైతుకు భీమా పరిహారం అందించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాల్సి ఆవస్యకతను గుర్తించాలని కోరుతున్నామని లేని పక్షంలో రైతుల పక్షాన వారికి రావాల్సిన హక్కుల కోసం వైఎస్ఆర్‌సిపి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, నియోజకవర్గ అబ్జర్వర్ ఎల్ఎం. మోహన్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, రాష్ట్ర కార్య దర్శిలు నార్పల సత్యనారాయణరెడ్డి, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, బోగాతి ప్రతాప్‌రెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, రైతు విభాగం కార్యదర్శిలు బొమ్మన శ్రీరామిరెడ్డి, తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మండల కన్వీనర్లు యల్లారెడ్డి, పరంధామరెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, ఖాదర్‌వలి, మహేశ్వర్‌రెడ్డి, శివశం కర్, కల్లూరు సూర్య నారాయణ, మడుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, నాగరత్నమ్మ, పసుపులేటి పద్మావతి, బండి లలితా కళ్యాణి, పార్వతి, లక్ష్మీదేవమ్మ, మదిరేపల్లి రవీం ద్రరెడ్డి, బూత్‌నాయకుడు రిత్విక్, ఎన్‌వి.నారాయణ, శెట్టిపల్లి నరసింహారెడ్డి, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, బెస్త గోపాల్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన దివ్యాంగ విద్యార్థి

పసల ప్రసాద్‌కు కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అభినందనలు

కొత్తచెరువు మే 11 ప్రభాతవార్త

అంగవైకల్యాన్ని జయించి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన విద్యార్థిని పసల ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సన్మానం నిర్వహించి ప్రత్యేకంగా అభినందించారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ సమగ్ర శిక్ష అమరావతి ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వెంచర్ స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది జోన్ల నుండి మొత్తం 919 మంది అంగవైకల్యంతో కూడిన విద్యార్థులను ఎంపిక చేశారు. వీరిలో 70 మందిని తుది ఎంపిక చేయగా, అందులో 25 మంది విద్యార్థులను ప్రత్యేక శిక్షణ కోసం ఎంపిక చేసి మౌంట్ ఎవరెస్ట్ అధిరోహణకు పంపించారు. ఈ బృందం ఏప్రిల్ 15న యాత్రను ప్రారంభించి, ఏప్రిల్ 25న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సుమారు 5364 మీటర్ల ఎత్తు వరకు చేరుకొని దేశభక్తిని చాటారు. అనంతరం ఏప్రిల్ 30న సురక్షితంగా తిరిగి వచ్చారు. శారీరక లోపాలను, అంగవైకల్యాన్ని అధిగమించి ఈ అరుదైన ఘనత సాధించిన విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, ఎస్‌పీడీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో విజ యవంతంగా నిర్వహించారు. ఇదే సందర్భంలో శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండ లా నికి చెందిన విద్యార్థి పసల ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శాలువా కప్పి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కడపల శం కర్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న, సమగ్ర శిక్ష అభియాన్ ఐఆర్పీలు మురళి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులైన పసల ప్రసాద్ ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, డీఈవో జి కృష్ణప్ప సత్కరిస్తున్న దృశ్యం

రిజర్వేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకూడదు

డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

శ్రీ సత్య సాయి జిల్లా, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల పీజీఆర్ఎస్ హాల్ నందు మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, రిజర్వేషన్ల ఖరారులో పాటించాల్సిన నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో అర్బన్ ఫ్రేమ్ సర్వే పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వేలు, గణాంకాల సేకరణలో పారదర్శకత పాటించాలన్నారు. సమీక్షా సమావేశం అనంతరం, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజలు కమిషన్ చైర్మన్‌ను కలిశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి తమ అభ్యంతరాలను, సూచనలను వినతిపత్రాల రూపంలో చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఆర్డీవో సువర్ణ, సీపీఓ విజయ్ కుమార్, డీపీఓ సమత, మున్సిపల్ కమిషనర్లు, జెడ్పీ సీఈఓ, డీఎల్డీ ఓలు, బీసీ కార్పొరేషన్ ఈడీ, ఎస్జీఎస్‌డ బ్ల్యూ కోఆర్డినే టర్, డీబీసీడ బ్ల్యూఓ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతి పత్రాలు స్వీకరిస్తున్న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా

భూగర్భ గనుల్లో విధ్వంసాన్ని ఆపండి..!

: కొండుపల్లిని కొల్లగొడుతున్నారంటూ కలెక్టరుకు ఫిర్యాదు

పెద్దవడుగూరు(తాడిపత్రి), మే11, ప్రభాతవార్త:

పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలోని భూగర్భ గనుల్లో సాగుతున్న విధ్వంసాన్ని ఆపండి అంటూ సోమవారం రైతు సంఘం నాయకులు కలెక్టరు ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్పయాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, తాడిపత్రి నియోజక వర్గ అధ్యక్షులు ఆదినారాయణ తదితరులు కొండుపల్లిని కొల్లగొడుతున్నారంటూ కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా సర్వే నం. 697,698 -ఎ,698 -సి,698-బి2, 688-ఎ2బి1,699లలో ఏడాది పాటు అక్రమంగా భూగర్భ ఖనిజాన్ని తవ్వి రూ.కోట్లు కొల్లగొట్టినా సంబంధిత అధికారులు చోద్యం చూస్తుండటంపై చర్యలు తీసుకోవాలని వారు వివరించారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు సాగిస్తున్న అక్రమ గనులను సీజ్ చేయాలని వారు కలెక్టరును కోరారు. కొండుపల్లి భూగర్భ గనుల్లో సాగుతున్న అక్రమ మైనింగ్‌పై మీడియాల్లో కథనాలు వెలువడినా, సీపీఐ ఆధ్వర్యంలో పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకొనిపోయినా చర్యలు లేవని, కొందరు అధికారులు అక్రమార్కులకే వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్నారని కలెక్టరుకు రైతు సంఘం నాయకులు వివరించారు. ఇటీవల ఎలాంటి అనుమతులు లేని గనిలో ప్రమాదం జరిగితే తప్ప మేలుకోని రెవెన్యూ, గనుల శాఖ అధికారులు సదరు గనిని తనిఖీ చేసి అక్రమా లు నిజమేనని తేల్చినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలే దో సంబంధిత అధికారులను విచారించాలని వారు కోరారు. అధికారులు సీజ్ చేసిన ఖనిజాన్ని కూడా రాత్రికి రాత్రే మాయం చేస్తున్నా అధికారులు చేష్టలు డిగి చూస్తుండటంపై కూడా విచారిం చాలని వారు కలెక్టరును కోరారు. మెజారిటీ గనుల్లో కనీస భద్రత కరవైం దని, నిబంధనలు గాలికి వదిలేశారని, ఈసీ లేని గనుల్లో కూడా తవ్వకాలు యథేశ్చగా సాగుతున్నా యని, క్షేత్రస్థాయిలో ప్రత్యేక విచారణ చేపడితే పెద్ద ఎత్తున అక్రమాలు బయట పడతాయని వారు కలెక్టరుకు వివరించారు.

-కొండుపల్లి గనుల అక్రమాలపై కలెక్టరుకు వివరిస్తున్న రైతు సంఘం నాయకులు

శరవేగంగా సాగుతున్న దేశీయ యుద్ధ విమానాల తయారీ కేంద్రం పనులు

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎయిర్ ఇండియా ప్రతినిధులు

పుట్టపర్తి టౌన్ మే 11 ప్రభాతవార్త:

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని బ్రాహ్మణపల్లి వద్ద దేశీయ యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి భూమి పూజ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈనెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, దేశ రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో పాటు పలువురు ముఖ్యులు విచ్చేస్తున్న నేపథ్యంలో బహిరంగ సభకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. బహిరంగ సభ వేదిక పక్కనే ఫైటర్ జెట్ విమానాల తయారీ పరిశ్రమకు సంబంధించిన భూమి పూజ నిర్వహించడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన ప్రతినిధులతో పాటు రక్షణరంగ ప్రతినిధులు, డ్రోన్ సంస్థల ప్రతి నిధులు పెద్దఎత్తున విచ్చేస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో పాటు రక్షణ శాఖకు చెందిన పలువు రు అధికారులు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. యుద్ధ విమానాల తయారీకి సంబంధించిన పరిశ్రమ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించడం, ప్రక్కనే దాదాపు 5000 మందితో బహిరంగ సభ చేపట్టడానికి అవసరమైన ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో డాగ్ స్క్వాడ్‌తో పాటు మెటల్ డిటెక్టర్ తదితర వాటితో బహిరంగ సభా ప్రాంతాన్ని, భూమిపూజ నిర్వహించే ప్రాంతాన్ని పోలీసులు జల్లెడ పడుతున్నారు. జిల్లాలోని పలు శాఖలకు చెందిన అధికారులకు కలెక్టర్ విడివిడిగా పనులు అప్పగించి త్వరి తగతిన దగ్గర ఉండి పూర్తి చేయించాలని ఆదేశిస్తున్నారు. భూమి పూజ సందర్భంగా డ్రోన్‌కు సంబంధించిన ప్రతినిధులు స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. దాదాపు15 వేల కోట్ల రూపాయలతో ప్రారంభం కానున్న ఫైటర్ జెట్ విమానాల తయారీ పరిశ్రమ కోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే 139 ఎకరాల భూమిని కేటాయించింది. రెండవ విడతలో రక్షణరంగ ప్రతినిధులు కోరిన మేరకు భూ మిని ఇవ్వడానికి సర్వం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. దాదాపు 600 ఎకరాల విస్తీర్ణంలో ఫైటర్ జట్ విమానాల తయారీ పరిశ్రమ ఈప్రాంతంలో ఏర్పాటు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్య మంత్రితో పాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి ఈ కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, డిఆర్ డిఓ ప్రతినిధులు

విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఏళ్లు గడుస్తున్నా మారని వీధిరాతలు

యాడికి(తాడిపత్రి),మే 11, ప్రభాతవార్త:

మండలంలో యాడికి తర్వాత రాయలచెరువు పంచాయతే జనాభా పరంగా, వ్యాపార పరంగా ముందంజలో ఉంది. వ్యవస్థల తీరు మారకపోవడంతో రాయలచెరువులోని జనానికి అవస్థలు తీరడం లేదు. చాలా వీధుల్లోని జనం వర్షాకాలం వచ్చిందంటే చాలు వణికిపోతున్నారు. వర్షపు నీరు కూడా ముందుకు పోయే పరిస్థితి లేకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే ఆగిపోవడం, దోమలు దండయాత్ర చేయడం, ప్రజలు రోగాల బారిన పడటం ఇక్కడ రివాజుగా మారింది. ప్రధానంగా బోయవీధికి ఇరువైపులా, ఉప్పరవీధి ప్రవేశమార్గం, రైల్వే స్టేషన్ రోడ్డు, కిడ్స్ ప్యారడైజ్ సమీపం, బీడీల వారి గేరి, గఫ్ఫారియా హోటల్ వద్ద నుంచి గ్రామీణ బ్యాంకు వరకు జాతీయ రహదారికి ఇరువైపులా వర్షపునీరు ముందుకు కదలలేని దుస్థితి నెలకొంది. ఇలా వర్షపు నీరు రోజుల తరబడి నిలువ ఉండటంతో దుర్వాసన, దోమల దాడి ఎక్కువై జనాన్ని వేదిస్తున్నాయి. పారిశుద్ధ్యం కోసం రూ. లక్షలు ఖర్చు చేస్తున్నామని, స్వచ్ఛతే పరమావధని చెప్పే అధికారులు, పాలకులు ఈ వీధుల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మడుగును తలపిస్తున్న రాయలచెరువులోని బోయవీధి

ముందుకు అడుగు యేలంటే ఆలోచించాల్సిందే

ఇక రాయలచెరువు ప్రవేశమార్గాలైన గుత్తి వైపు, తాడిపత్రి వైపు జాతీయ రహదారి పక్కన పడేస్తున్న కోళ్ల వ్యర్థాలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. బస్సులు, కార్లు, లారీల్లో ప్రయాణించే ప్రయాణికులు నిద్రలో ఉన్నప్పటికీ ముక్కుపుటాలు అదిరే దుర్వాసన రాగానే ఇది రాయలచెరువే అనేలా పరిస్థితి తయారైందని ప్రజలు వ్యంగ్యోక్తులు విసురుతున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఏళ్లు గడుస్తున్నా మారని తమ వీధిరాతలపైనా, పారిశుద్ధ్యంపైనా ఉన్నతాధికారులైనా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.